# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## కీలకంగా మారనున్న..

# కొత్త ఓటర్లు..!

- లక్షల కొత్త ఓటర్లు..1,13,550
- 10న విడుదలైన జాబితా..
- అత్యధికం గద్వాల..అత్యల్పం నాగర్‌కర్నూల్..




ఉమ్మడి పాలమూరులో రాజకీయాలు కీలక దశకు చేరుకున్నాయి. ఈక్రమంలో కొత్త ఓటర్లు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపనున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొత్తగా 1,13వేల550 మందికి నూతన ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఈనెల 10న ఎన్నికల అధికారులు విడుదల చేసిన జాబితాలో లెక్క తేల్చారు. అయితే కొడంగల్,షాద్‌నగర్ మినహా మిగతా 12 నియోజకవర్గాలకు సంబంధించి డాటాను అధికారులు వెల్లడించారు. అయితు అభ్యర్థుల గెలుపు, ఓటముల్లో వీల్లు కీలకంగా మారే అంశంపై రచ్చలు జరగుతున్నాయి. గతేదితో పోల్చితే ఈసారి నూతన ఓటర్లుగా చాలా మంది నమోదు చేసుకోవడం ఇందుకు ఉదాహరణగా చెప్పకోవచ్చు. మొదటి నుంచి విలక్షణమైన తీర్పు పాలమూరు ఓటర్ల సొంతం. వారికి అనుకూలంగా మంచి చేస్తున్న ప్రభుత్వంపై అనూకూలంగా తమను పట్టించుకోని పార్టీలకు వ్యతిరేఖంగా ఉండడం సర్వసాధరణంగా జరుగుతూనే ఉంటుంది. అయితే వ్యక్తిగా, పార్టీకా అనే స్థాయిలో ప్రజల్లో మార్పు వచ్చిందని చెప్పవచ్చు. వారి ఓటు అభివృద్ధి, మార్పుకోసమా, నోటాకు వేస్తారా అనే విషయాలు మరికొన్ని రోజుల్లో తెలియాల్సి ఉన్నది.

*మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 24, ప్రభాతవార్త :*

**అత్యధికం గద్వాల్లో..** యువ ఓటర్లు లెక్క మిగతా నియోజకవర్గాలతో పోల్చితే జోగు లాంబ గద్వాలలో ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. అయితే ఓటర్ల వారీగా చూస్తే వన పర్తి జిల్లాలో అత్యధికంగా ఉన్నారు. 2,71,151 ఓటర్లతో ఉమ్మడి పాలమూరు జిల్లా లోనే వనపర్తి టాప్‌లో నిలువగా యువోటర్లు 12073 మంది ఉన్నట్లు తాజా జాబితా ప్రకారం తెలుస్తున్నది. ఇదిలా ఉండగాయువ ఓటర్లు ఎటు వైపు ఉంటారే చర్చ గత కొన్ని రోజులుగా ప్రజల నోళ్లల్లో నానుతున్నది. సామాజిక మాధ్యమాలకు ఎక్కువగా ఆకర్షితులై, సామాజిన మాధ్యమాల్లో వస్తున్న ట్రోల్స్, ఎలక్షన్ల వివరాలు, తదితరల అంశాలను నమ్మి అధికశాతం ఓటర్లు ప్రభావితమయ్యే అవకాశం ఉండడంతో ఈ ఎన్నికల్లో సోషల్ మీడియా పాత్ర కీలకంగా మారింది. ప్రతి అభ్యర్థి ప్రత్యేకంగా ప్యాకేజీలు ఇచ్చి సోషల్ మీడియా టీంను పెటుకున్నట్లు సమాచారం ఉన్నది.

**యువ ఓటర్లను ఆకర్షించేందుకు..**

యువ ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా రాజీకీయ పార్టీలు నానా ప్రయత్నాలు చేస్తున్నాయి. రోజువారీగా విందులు దావత్‌లు ఇస్తూనే ఓవైపు క్రికెట్ పోటీలు, క్రికెట్ కిట్లు ఇస్తూ ఓటర్లను మంచి చేసుకునే యత్నాలు మొదలు పెట్టారు. అయితే చాలా నియోజకవర్గాల్లో యువ ఓటర్లు, కొత్త ఓటర్లు గెలుపు ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని రాజీకయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. హైదరాబాద్ లాంటి ప్రాంతాల నుంచి వాహనాలు పెట్టి ఖర్చులకు ఇచ్చి మరి ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. జోగుళాంబ జిల్లాలో అక్షరాస్యత తక్కువగా ఉన్నా యువ ఓటర్ల అధికంగా ఉండడం విశేషం. ఉమ్మడి జిల్లాలోనే యువ ఓటర్ల నమోదులో జోగుళాంబ గద్వాల జిల్లా రెండో స్థానంలో నిలిచి 12,385 మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకోవడం గమనార్హం.

**నియోజకవర్గాల వారీగా కొత్త ఓటర్ల లెక్క..**

| నియోజకవర్గం | ఓటర్ల సంఖ్య |
|---|---|
| 1.మహబూబ్‌నగర్ | 8,209 |
| 2నాగర్‌కర్నూల్ | 7,116 |
| 3.దేవరకద్ర | 8,479 |
| 4.మక్తల్ | 9,620 |
| 5.నారాయణపేట | 10,002 |
| 6.జోగుళాంబ గద్వాల | 12,385 |
| 7.అలంపూర్ | 10,760 |
| 8.అచ్చంపేట | 9,302 |
| 9.కొల్లాపూర్ | 8,192 |
| 10.కల్వకుర్తి | 9,720 |
| 11.జడ్చర్ల | 7,692 |
| 12.వనపర్తి | 13,073 |
| **మొత్తం** | **1,13,350** |

# నువ్వా..? నేనా..??!!

- భూత్పూర్‌లో హోరాహోరీ పోరు.. - అంతుపట్టని ఓటరు నాడి..



**భూత్పూర్,నవంబర్ 24,ప్రభాతవార్త :** వారం రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులు పోటాపోటీగా ముందడుగు వేస్తున్నారు.నువ్వా..?నేనా..? అన్నట్టుగా గ్రామాల్ని చుడుతున్నారు. రెండు మార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి,సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి హాట్రిక్ కొట్టాలని విశ్వప్రయత్నాలు చేస్తుండగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,డీసీసీ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అధికార పార్టీ బీఆర్ఎస్‌కు ధీటుగా దూసుకుపోతున్నారు.యువకులు,ఉద్యోగులు,నిరుద్యోగులను తమ వైపు తిప్పుకుని ప్రభుత్వం పట్ల వారికున్న నిరాసక్తతను తనకనుకూలంగా మలచుకుంటున్నారు. ఊరూరి యువతకు కూడగట్టుకుని ఓటు బ్యాంకును పెంచుకుంటున్నారన్న అభిప్రాయం విశ్లేషకుల నుంచి వ్యక్తమౌతోంది.రెండు దఫాలు ఎమ్మెల్యేగా ఉంటూ తాను నియోజనవర్గంలో చేసిన,చేపట్టిన అభివృద్ధి పనులు,పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. తాను చేసిన అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయన్న ధీమాతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ధృడనిశ్చయంతో ఉన్నారు.ఎమ్మెల్యే మున్సిపల్,మండల పరిషత్ చైర్మన్లు,ఇతర ముఖ్యనాయకులను కూడగట్టుకుని ఇంటింటికి వెళ్తూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించే విధంగా పకడ్బంధీ చర్యలు చేపట్టారు.స్థానికంగా ఎక్కడినాయకులను అక్కడే తమ తమ ప్రాంతాలలో ఓటు బ్యాంకును సంపాధించే విధంగా స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోంది.ఎమ్మెల్యే ఆదేశానుసారం ఆయా గ్రామలు,పట్టణాలు,జీపిలలోని వార్డులలో ముఖ్యనాయకులతో పాటు వార్డు సభ్యులు,కౌన్సిలర్లు విస్తృతంగా పర్యటించే ఆదేశాలిచ్చినట్లు కూడా తెలుస్తోంది.ఈ సారి ఎన్నికలకు కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుల్ని తమ వైపు మళ్లించుకున్నప్పటికిని సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల ఈ సారి విజయం సాధించేందుకు చమటోడ్చుతున్నారని చెప్పకతప్పదు.ఇక ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి జీఎంఆర్ కూడా తనదైన శైలిలో విస్తృతంగా ఏర్పాట్లు చేసుకున్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామం,ఆమ్లెట్,తండాలను వదలకుండా తిరుగుతూ ఓటు బ్యాంకును కూడగట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.పార్టీ మండల అధ్యక్షులు,గ్రామ కమిటీ సభ్యులతో కలిసి ప్రజలముందుకు వెళ్తూ ఓటు బ్యాంకును కూడగట్టుకుంటున్నారు.అటు బీఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ అభ్యర్థులెవరొచ్చినా కుప్పలుతెప్పలుగా హాజరౌతున్న జనం తాము పదిలపర్చుకున్న ఓటును ఎవరికేస్తారన్నదీ ప్రశ్నార్థకంగా మిగిలుతోంది.వారొస్తే వారికి జై..వీరొస్తే వీరికి జై కొట్టే జనాలు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఎవరిని గెలిపిస్తారో..ఎవరిని ఓడిస్తారోనన్న భయాందోళనలు అభ్యర్థులనుంచి వ్యక్తమౌతున్నాయి.జాతీయ పార్టీ అభ్యర్థి కొండా ప్రశాంత్‌రెడ్డి మాత్రం నామమాత్రంగానే తిరుగుతున్నట్లు తెలుస్తోంది.వీరితో పాటు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలోని బీఎస్పీ తరఫున సంతోష్‌రెడ్డి,ప్రజా ఏక్తా పార్టీ తరఫున భూత్పూర్‌కు చెందన గడ్డం ఎల్లప్ప,ధర్మ సమాజం పార్టీ తరఫున భూత్పూర్ మండలం కరివెనకు చెందిన జంగయ్య,స్వతంత్ర అభ్యర్థిగా భూత్పూర్ మండలం పాతమొల్గరకు చెందిన మందడి నర్సింహ్మారెడ్డి పోటీ పడుతున్నారు.అధికార,ప్రతిపక్ష పార్టీ అభ్యర్థుల మాటటుంచి మిగిలిన అభ్యర్థులెవరూ ఓటర్లను ప్రభావితం చేయలేకపోతున్నారనే విమర్శలు బాహాటంగా వినవస్తున్నాయి.ఏదేమైనా బీఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థిలిరువురు నువ్వా..నేనా అన్నట్టుగా భూత్పూర్‌లో తమ ప్రాభవాన్ని చాటుకునేందుకు తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు. మరో వారం రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఎవరు నెగ్గుతారో..ఎవరు ఓడుతారో నని విశ్లేషకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### కృష్ణ చెక్‌పోస్టు దగ్గర ముమ్మరంగా

## వాహనాలు తనిఖీలు: సిఐ రామ్‌లాల్

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 24 ప్రభాతవార్త :** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని బార్డర్ చెక్‌పోస్టు దగ్గర పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీఐ రామ్‌లాల్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని తెలిపారు. వాహనాల సమాచారం, నంబర్లు నమోదు చేయడం జరుగుతుందని ప్రజలు 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకు వెళ్లరాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన వివరాలు ఉండాలని సిఐ తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని సిఐ తెలిపారు. వాహనాల తనిఖీల్లో ఏఎస్సై సురెందర్‌బాబు, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు ఉన్నారు.



చెక్‌పోస్టు దగ్గర ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేస్తున్న దృశ్యం

## సమసమాజ మార్పుకోసం అహర్నిశలు కృషి..

**ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగ**

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 24 ప్రభాతవార్త :** సామాజిక న్యాయం కోసం నినదిస్తున్న ఉద్యమనేత, సమసమాజ మార్పుకోసం అహర్నిశలు కృషిచేస్తున్న మాదిగ హక్కుల నేత మందకృష్ణ మాదిగ మక్తల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డికి మద్దతుగా నేడు మక్తల్ పట్టణ కేంద్రానికి రావడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మాదిగ హక్కుల ఎస్సీ వర్గీకరణ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ప్రతి ఒక్క మాదిగ గళం దండోరా అందరూ కూడా మక్తల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డికి మద్దతుగా బిజెపికి ఓటువేసి గెలిపించాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మక్తల్ అభ్యర్థి జలంధర్‌రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగ

## జిల్లాలో ఎన్నికల సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ లను త్వరగా పంపిణీ చేయాలి..

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల ప్రతినిధి నవంబర్ 24 ప్రభాతవార్త:** జిల్లాలో ఎన్నికల సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌లను త్వరగా పంపిణీ చేయాలని ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పంపిణీ అధికారికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ఐడీఓసి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది పంపిణీ గదిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. - మిగతా3లో..



### బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో..

## చేరిన అలంపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాం

**పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అలంపూర్ ఎమ్మెల్యే చేరిక**

**కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తా ఎమ్మెల్యే అబ్రహాం**

ఇటిక్యాల,నవంబరు 24 ప్రభాతవార్త : అలంపూర్ నియోజకవర్గం కింగ్ ఎమ్మెల్యే అబ్రహాం శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో అధికార పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే అబ్రహాంకు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలంపూర్ నియోజకవర్గం నుండి మరోసారి టిఆర్ఎస్ పార్టీ నుండి రెండు నెలల క్రితమే ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే అబ్రహాం ప్రకటించిన నామినేషన్ల సమయంలో బి ఫామ్ ఇవ్వకుండా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి పార్టీ ఒత్తిడి తెచ్చి తన మద్దతుదారుడు విజయుడుకు టికెట్ ఇప్పించుకోవడంతో కొన్ని రోజులుగా పార్టీపై అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యే అబ్రహాం తర పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం ఉదయం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లు ఎమ్మెల్యే అబ్రహాం తెలిపారు. అలంపూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాం కాంగ్రెస్ పార్టీలో చేరికతో అధికార పార్టీకి ఎన్నికల సమయంలో బిగ్‌షాక్ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపి మల్లురవి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ నాయకులు సీతారాంరెడ్డి,జడ్పీటిసి రాజు, మద్దిలేటి, నీలి శ్రీనివాసులు, జోగుల రవి, మధునాయుడు, కె. రవి, జయచంద్రరెడ్డి పాల్గొన్నారు.



పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అలంపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాం

## దేశ,రాష్ట్ర సుభిక్షత కోసం బిజెపి పార్టీని ఆదరించండి..

**కర్ణాటక రాష్ట్ర కోలార్ ఎంపీ,మునిస్వామి**

**అమరచింత,నవంబర్ 24,ప్రభాతవార్త :** దేశం,రాష్ట్రం సుభిక్షితంగా ఉండాలంటే తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో బిజెపి పార్టీని ప్రజలు ఆదరించాలని కర్ణాటక రాష్ట్ర కోలార్ ఎంపీ,మునిస్వామి అన్నారు.శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో బీసీ కాలనీ పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలలో దళితుని ముఖ్యమంత్రి చేస్తానని,దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం వాగ్దానాలు చేస్తుందని అలాంటి హామీలను ప్రజలు నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారెంటీలకు వారంటీ లేదని అలాంటి హామీలు ఎన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన అన్నారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారానే దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,నరేంద్ర మోడీ అమలు చేస్తున్న కేంద్ర సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నారని - మిగతా3లో..



అమరచింతలో బిజెపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కోలార్ ఎంపీ మునిస్వామి

## పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాద్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి

**వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి**



పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 24,ప్రభాతవార్త :** పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాద్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి అన్నారు.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఆమె జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది చేయాల్సినవి/చేయకూడని విధుల జాబితాను సిద్ధం చేసి అందజేశారు.ఈ సందర్భంగా ఎన్నికల నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు తమ హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నియంత్రణలో పోలీస్ యంత్రాంగం క్రమశిక్షణతో పనిచేయాలన్నారు.పోలింగ్ స్టేషన్‌లో విధులలో ఉన్న స్టాటిక్ పోలీస్ సిబ్బంది నిరంత రం అప్రమత్తంగా ఉండాలని,ఓటర్లు తమ ఓటు వేసిన తర్వా త పోలింగ్‌బూత్,పోలింగ్ స్టేషన్ చుట్టూ తిరగకుండా చూసుకోవాలన్నారు.ఓటింగ్ చివరి గంటలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.పోలింగ్ స్టేషన్ యొక్క 100 మీటర్ల వ్యాసార్థంలో గుమిగూడడం/వాహనాలు నిలపడం వంటి లేకుండా చూడాలన్నారు.పోలీస్ స్టేషన్,ఎస్ఐ,మొబైల్ పార్టీ ఇంచార్జ్, మొదలైన నిషేధిత పదార్థాలతో ఎవరినీ పోలింగ్ స్టేషన్‌లోకి తుపాకీలు మొదలైన నిషేదిత పదార్థాలతో ఎవరినీ పోలింగ్‌స్టేషన్‌లోకి అనుమతించవద్దన్నారు. ప్రిసైడింగ్ అధికారి ప్రత్యేకంగా అభ్యర్థించకపోతే ఏ పోలీసు అధికారి పోలింగ్ బూత్ లోకి ప్రవేశించకూడదన్నారు.

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు

## మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకం.

**- నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్‌కుమార్, మిథిలేష్ మిశ్రా**




సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్‌కుమార్, మిథిలేష్ మిశ్రా



సమావేశానికి హాజరైన మైక్రో అబ్జర్వర్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 24 ప్రభాతవార్త:** జిల్లా పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్‌కుమార్, మిథిలేష్ మిశ్రాలు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం మైక్రో అబ్జర్వర్లకు ఓటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ సాధారణ పరిశీలకులు మిథిలేష్ మిశ్రా మాట్లాడుతూ స్వేచ్ఛగా, సజావుగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంతో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో ప్రతి అంశాన్ని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతి దశలో నిర్ణయాత్మకంగా ఉంటుందన్నారు. జిల్లాలోని 210 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను ఎన్నికల సంఘం నియమించిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30కు మాక్ పోలింగ్ నిర్వహణ అలాగే మాక్ పోలింగ్ 50 ఓట్లు వేశారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. 29వ రోజునే మీకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ముందుగా పోలింగ్ కేంద్రాల మౌళిక వసతులను పరిశీలన చేయాలని సూచించారు. 30వ తేదీ పోలింగ్ రోజున ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రక్రియ నుంచి పూర్తి స్థాయి పోలింగ్ పూర్తయ్యే వరకు సూక్ష్మస్థాయిలో పరిశీలన చేసిన అంశాలను అనెక్సర్ 28లో నమోదు చేసి అదే రోజు రాత్రి రిసీవింగ్ సెంటర్‌లో నేరుగా జనరల్ అబ్జర్వర్లకు అందజేయాలని సూచించారు. పోలింగ్ ఉదయం 7 గంటలకే ప్రారంభం కావాలని, ఏదైనా కారణాలతో ఉదయం 8 గంటల వరకు కూడా వెంటనే తమకు తెలియపర్చాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకుంటే అట్టి పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మాక్ పోలింగ్ ప్రారంభమయ్యేప్పటి నుంచి పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఈవీఎంలను తరలించే వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలను ఆయన అవగాహన కల్పించారు. కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల మరో సాధారణ పరిశీలుకులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లో నిర్వహించే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని, బూత్‌లో ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలని సూచించారు. పీఓ డైరీలో అన్ని సంఘటనలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా పరిశీలన చేయాలని అలాగే ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేదని తప్పక చూడాలన్నారు. ముఖ్యంగా ఈవీఎంలు సరిగ్గా అనుసంధానం చేశారా, మాక్ పోలింగ్ తర్వాత క్లీయర్ బటన్ నొక్కరా లేదా పరిశీలన చేయాలని సూచించారు. ఓటర్ ఐడీ కార్డులతో వచ్చి ఓటు వేస్తున్నారా పరిశీలన చేయాలని అన్నారు. ఈవీఎంలు పద్ధతి ప్రకారం సీల్ చేశారా లేదా చూడాలన్నారు. 17ఏ సరిగ్గా రాస్తున్నారా అలాగే 17 సి ఏజెంట్లకు ఇచ్చారా పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించబడినవ లేదా పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం ఈవీఎంల నిర్వహణ పనితీరుపై ఈవీఎం ట్రైనర్ రాఘవేందర్ శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్‌రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్ పాండే, మైక్రో అబ్జర్వర్లు తదితరులు ఉన్నారు.

## 26న దేవరకద్రకు రేవంత్‌రెడ్డి రాక

**దేవరకద్ర,నవంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్రకు ఈ నెల 26న టీపీసీసీ అధినేత రేవంత్‌రెడ్డి వస్తున్నారు.దీనికి గాను కాంగ్రేస్ పార్టీ నాయకులు దేవరకద్రలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రేవంత్‌రెడ్డి దేవరకద్రకు వస్తున్నారు.స్థానిక విధ్యుత్‌సబ్‌స్టేషన్ సమీపంలో స్థభాస్థలిని ఏర్పాటు చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి హెలిక్యాప్టర్‌లో వస్తున్నందన హెలిప్యాడ్‌ను కూడ ఏర్పాటు చేస్తున్నారు.దీనికి గాను దేవరకద్ర నియోజకవర్గంలోని అన్ని మండలాలనుండి పార్టీ కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో తరలివస్తున్నందున దానికి తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.అలాగే అదే రోజు రేవంత్‌రెడ్డి నారాయణపేటలో జరిగే ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కూడ పాల్గొనే అవకాశం ఉంది.



## నేడు పీజీ సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్..

**బిజినేపల్లి,నవంబరు 24 ప్రభాతవార్త :** పాలెంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాలలో పిజి తెలుగు కోర్సులో 2023,24 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్లను ఈనెల 25న స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా సిపిగెట్ 2023 నిబంధనల ప్రకారం భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. విధ్యారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ తెలుగులో సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. డిగ్రీలో 50శాతం మార్కులు కలిగిన వారు 3 పాస్ ఫొటోలు, 3 జతల జిరాక్స్ సర్టిఫికెట్లు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు. విద్యార్థులు కోర్సు ఫీజుతోపాటు యూనివర్సిటీ ప్రాసెసింగ్ ఫీజు రూ. 2100 చెల్లించాలన్నారు. స్పాట్ అడ్మిషన్లలో చేరిన విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంట్ వర్తించదని అన్నారు. పూర్తి వివరాలకు కళాశాల కార్యాలయం నందు సంప్రదించాలని తెలిపారు.



## అందరి సహకారంతో అభివృద్ధి పథంలో కొనసాగుదాం..

### ఎంపిపి అరుణ నరసింహారెడ్డి




**ఉప్పునుంతల,నవంబరు 24 ప్రభాతవార్త :** అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే విజయవంతంగా అభివృద్ధి పథంలో కొనసాగుతామని, అందరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపిపి అరుణ నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిపి అరుణ నరసింహారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వారి సమస్యలపై సమావేశంలో ఏకరువు పెట్టుకున్నరు. గత సమావేశంలో తీర్మానించిన పనులపై సభ్యులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సాధారణ ఎన్నికలు జరుగుతుండంతో సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా కొనసాగింది. ఈ సమావేశంలో ఎంపిపి అరుణ నరసింహారెడ్డితో పాటు జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, మండల పంచాయతీ అధికారి నారాయణ, అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులను కలిసిన మంత్రి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 24,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పలు మజీద్‌ల వద్ద శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముస్లిం సోదరులను కలిసారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉందని...మీకు అండగా నిలిచిన పార్టీని..ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు.నియోజకవర్గ పరిధిలో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల వపతులతో షాదీఖానాల నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తరువాత మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలో మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నా మన్నారు.షాదీ ముబారక్ పథకం ద్వారా రూ.లక్ష 116 లను అందచేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు మంత్రి వెంట మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

**దేవరకద్ర,నవంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్రలో బిఆర్ఎస్ నాయకుడు లాల కోట అంజన్న యాదవ్ ఇంట్లో శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజుల పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొని ఆమె ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆల మంజులను లాల్‌కోట అంజన్న యాదవ్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



**Format C-1**

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **KASIREDDY NARAYAN REDDY H.No. 3-21, Khanapur Villiage, Thalakondapalli Mandal, Ranga Reddy District – 509321,Telangana**

Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**

Name of Election: **LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency: **83 - KALWAKURTHY**

**I KASIREDDY NARAYAN REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XXIV Addl. Metropolitan Magistrate, Rachakonda | Filed a final report before the Hon'ble Metropolitan Session Court for Trails of SCs & STs Cases cum VII additional District & Sessions Judge Cyberabad. | Pending | 420 r/w. 34 IPC. Sec.3(1) (r) (s) SC ST POA Act, 2015. Allegation of cheating and abusing on the name of cast. However, the result given as false in final report vide No.66/C1/RK/2021, dated 28.05.2021. C.A.No.11779 of 2021 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **KASIREDDY NARAYAN REDDY**

(83) - KALWAKURTHY, (INC) Candidate.

## అందరికీ జై అంటున్నారు ఓటు ఎవరికి?

**ఉండవెల్లి,నవంబరు 24 ప్రభాతవార్త:** ఓటర్లందరికి జై అంటున్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఓటు అడగడానికి వెళ్లిన ప్రతి ఒక్కరికి మా ఓటు మీకే అని సమాధానం ఇస్తున్నారు. దీంతో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తాము గెలుస్తామా లేదా అన్నసందేహాలను వ్యక్తం చేస్తున్నారు. ఓటర్లు ప్రచారానికి వచ్చిన ప్రతి ఒక్కరికి జై కొడుతున్నారు. దీంతో ప్రచారానికి వెళ్లిన నాయకులు, కార్యకర్తలతో పాటు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు సైతం ఆందోళనకు గురవుతున్నారు.

# ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు..

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 24,ప్రభాత వార్త :** గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయని బిఆర్ఎస్ పార్టీకి ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ప్రజలతో ఎన్నికై మంత్రి పదవి పొందిన నిరంజన్ రెడ్డి తన పదవిని అడ్డం పెట్టుకుని అభివృద్ధి పేరిట అవినీతిరి,ఆరాచకాలకు పాల్పడ్డారని,దేవాదాయ, పెబ్బేరు సంత భూమిలో పాటు కృష్ణా నదివి సైతం ఆక్రమించాడని ఆరోపించారు. భూ అక్రమణ ఆరోపణల పై మీడియాను తీసుకెళ్తానని ప్రగల్బాలు పలికిన మంత్రి నేటి వరకు కూడా ఎందుకు తీసుకెళ్లలేదో ప్రజలకు చెప్పాలన్నారు.గిరిజన బిడ్డను అడ్డం వరకు కూడా ఎందుకు తీసుకెళ్లలేదో ప్రజలకు చెప్పాలన్నారు.గిరిజన బిడ్డను అడ్డం పెట్టుకుని సబ్సిడీలు,కాంట్రాక్టులు,అక్రమాస్తులు కూడబెట్టుకున్న మంత్రి ప్రశ్నించిన వారి పై అక్రమ కేసులు పెట్టించారని విమర్శించారు.గతంలో కూడా ప్రజల తరపున ప్రశ్నించిన బీసీ నాయకుల పై అనేక కేసులు పెట్టించడమే గాక ఉద్యమకారులను పోలీసుల చేత విచక్షణా రహితంగా కొట్టించిన ఘనత కూడా మంత్రికే దక్కిందన్నారు.నర్సింగ్ కళాశాల భగీరథ ఫంక్షన్ హాల్లో,బిఎస్సి అగ్రికల్చర్ కళాశాల కోళ్ల ఫామ్‌లలో నిర్వహించటం అభివృద్ధా అని సూటిగా ప్రశ్నించారు.మంత్రి తన క్యాంపు కార్యాలయం ఖాళీ చేయకుండా,అధికారిక వాహనాలను సైతం ప్రచారానికి వాడుకుంటున్న కూడా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోకపోవటం సరికాదన్నారు.ప్రజల మద్దతు కోల్పోయిన మంత్రి డబ్బుల ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని,ఇవాళ,రేపు కోట్లాది రూపాయలు పంపిణీ చేసేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయని,వీటిపై ఎన్నికల అధికారులు నిఘా పెట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ సైతం డమ్మీ అయ్యారని,ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోవట్లేదన్న విమర్శలు వస్తున్నాయని,ప్రజలు కట్టిన పన్నుల ద్వారా జీతాలు తీసుకుంటూ నాయకులు చెప్పినట్లు పని చేయడం సమంజసం కాదన్నారు.అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకొని,ఎన్నికలు సజావుగా జరపాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ను కోరారు.ఈ కార్యక్రమంలో అంజన్న యాదవ్,మురళీధర్ గౌడ్,టైలర్ కృష్ణ,తిరుపతి యాదవ్,ఎడవల్లి భాస్కర్,సత్తయ్య,రమేష్ నాయక్,కిషన్,వెంకటేష్ యాదవ్,రంగదాస్ గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్

**డిసెంబర్ 3న హామాలీ సభ్యత్వం తీసుకోవటానికి సిద్ధంగా ఉండాలి**

**గిరిజన బిడ్డను అడ్డం పెట్టుకుని అక్రమాస్తులు కూడబెట్టుకున్న మంత్రి**

**మంత్రి నిరంజన్‌రెడ్డి పై మండిపడిన కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్**

## జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు నాలుగు పాఠశాలల ఎంపిక

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 24 ప్రభాతవార్త:** నేడు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్ నందు నిర్వహించబడినాయి. ఈ జిల్లా స్థాయి పోటీలో 72 పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు రిపోర్టులను ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని, దాని కొరకు ప్రకృతిని అర్థం చేసుకొని ప్రకృతిని పరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులైన మీ అందరి భుజస్కందాలపైన ఉందన్నారు. అనంతరం విద్యార్థులు తమ తమ ప్రాజెక్టులను వివరించారు.ముగింపు సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణం సమతుల్యం లోపించడం వల్ల ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందని కాబట్టి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపైనే ఉందన్నారు. మొత్తం ప్రాజెక్టుల నుంచి నాలుగు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెన్నచర్ల విద్యార్థులు సురేష్, శివమణిలు రూపొందించిన ఆవు పేడ బూడిదతో ధాన్యం యొక్క నిలువ సామర్థ్యాన్ని పెంచటం అనే ప్రాజెక్టు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాజిపేట విద్యార్థులు సౌమ్య, కావ్య రూపొందించిన పాము కాటు నుంచి జాగ్రత్తలు అనే ప్రాజెక్టు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లి విద్యార్థులు శ్రీవాణి, అంజలి రూపొందించిన వేప చెట్లకు వచ్చే డై బ్యాక్ వ్యాధి నివారణ, కేకే రెడ్డి ఉన్నత పాఠశాల తెల్కపల్లి విద్యార్థులు వర్షిత, స్నేహలు రూపొందించిన సంప్రదాయ పద్ధతుల ద్వారా మూత్రపిండ వ్యాధుల నివారణ ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. రాష్ట్ర స్థాయికి ఎంపిక ఆయన విద్యార్థులకు ప్రశంస పత్రాలతో సన్మానించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్, అకాడమీ కోఆర్డినేటర్ సురేష్‌బాబు, జడ్జీలుగా నాగరాజు, అరుంధతి, శిరీష, రాములు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశాంస పత్రాలతో సత్కరిస్తున్న దృశ్యం

## నన్ను ఓడించినా.. వనపర్తిని గెలిపించాను..

**నేను చేసేదే చెబుతా..చెప్పింది చేస్తా**

**జూటా మాటలు చెప్పడం నాకు రాదు**

**చిన్నారెడ్డి టికెట్‌కు గ్యారంటీ లేదు వాళ్లు ఇచ్చే 6 గ్యారెంటీలకు భరోసా ఏది**

**మంత్రి సమక్షంలో పలువురు పార్టీలో చేరికలు...**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 24,ప్రభాతవార్త :** 2014 ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో నన్ను ఓడించినా సీఎం కేసీఆర్ ఆశీస్సులతో 2018 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందానని..నేను చేసేదే చెబుతానని.చెప్పింది చేస్తానని,జూటా మాటలు చెప్పడం నాకు రాదని.కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న చిన్నారెడ్డి టికెట్ కు గ్యారంటీ నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు.శుక్రవారం ఖిల్లా ఘనపురం,వనపర్తి మండలానికి చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదిన్న రేళ్లలో రాష్ట్రంలో బతుకు దెరువు మీద సుస్థిరం చేసినం...ఇప్పటి వరకు సాగునీరు,తాగునీరు,విద్య, వైద్యం,రహదారులు,ఉపాధికల్పన వంటి వాటి పై పెట్టుబడులు పెట్టామన్నారు.ఇప్పుడు ప్రజల సంక్షేమం పై మరింత దృష్టి పెట్టామని,నీళ్లిచ్చి,కరెంట్ ఇచ్చి రైతుబంధు ఇచ్చి,పండిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆదర్శంగా తెలంగాణ వ్యవసాయం నిలిచిందన్నారు.గతంలో 50 సీఎం సహాయ నిధి చెక్కులు వస్తే గగనం,కానీ నియోజకవర్గం పరిధిలో గడిచిన 5 ఏండ్లలో 17 వేలు సీఎం సహాయ నిధి చెక్కులు బాధితులకు అందించానని అన్నారు.ఆఖరి 10 సంవత్సరాల్లో కాంగ్రెస్ హయాంలో 24 వేల ఉద్యోగాలు ఇచ్చారని,తెలంగాణ ఏర్పాటు అయిన ఆంధ్ర,తెలంగాణ ఉద్యోగుల విభజన పంచాయతీ తెంపడానికి రెండేళ్లు పట్టిందన్నారు.మిగిలిన 7 ఏండ్ల కాలంలో 1 లక్ష 62 వేలు ఉద్యోగాలు ఇచ్చామన్నారు.6.50 లక్షల మంది కంప్యూటర్ ఉద్యోగాలు,16 లక్షల మందికి పారిశ్రామిక రంగాల్లో ఉపాధి వచ్చిందని,దీని మీద మాట్లాడే దమ్ము ఎవరికీ లేదన్నారు.పేదరికంలో ఉండే మహిళలకు రూ.3 వేలు సౌభాగ్యలక్ష్మి భూమి లేని వారికి కూడా కేసీఆర్ బీమా పథకంను రైతు బీమా తరహాలో అందచేస్తామని..గ్యాస్ డీజిల్,పెట్రోల్ ధర కేంద్రం చేతిలో ఉంటుందని,అది పెరగడమే తప్ప తగ్గడం లేదని,అందుకె రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీ భరించి రూ.400 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చే 6 గ్యారంటీల పరిస్థితి ఎట్లా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు.100 జాకీలే పెట్టిన లేవని కాంగ్రెస్ పార్టీ...అలాంటి పార్టీ కి ఓటు వేస్తే వృదా అవుతుందన్నారు.మన ప్రాంత అభివృద్ధి కోసం జిద్దు మీద పని చేస్తున్నాం కాబట్టే ఇంత వేగంగా రాష్ట్రం,నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు.తెలంగాణ ఏర్పాటు తరువాత సాగునీళ్ల రాక తో భూములు ధరలకు రెక్కలు వచ్చాయని అన్నారు.మాట ఇచ్చిన ప్రకారం గా ఖాన్ చెరువును నింపిన....దానికి సంబంధించిన కాలువ పనులను జరుగుతున్నాయని..ఒక దిక్కు బీమా కాలువ,మరోపక్క ఖాన్ చెరువు ఇంకోపక్క ఖాన్ చెరువు కాలువ వల్ల సాగునీళ్లు పుష్కలంగా అందుబాలులోకి వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ తరగతుల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,సింగిల్ విండో డైరెక్టర్లు వెంకట్రావు మధుసూదన్ రెడ్డి,జిల్లా సమన్వయ కర్త రాములు యాదవ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్‌ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పలువురు చేరికలు

## దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..!

### - అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**దేవరకద్ర,నవంబరు24 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు.పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.



అలంకరణలో అమ్మవారు..



దేవరకద్రలో వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

**ఘనంగా కుంకుమార్చన..**

దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 25న శనిత్రయోదశి ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి, నవంబరు 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలో గల శ్రీ సార్ధ సప్త శనేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 25న శనిత్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమఠం విశ్వనాథశాస్త్రి గురువారం తెలిపారు. శని త్రయోదశి సందర్భంగా శనివారం శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిలతైల అభిషేక, అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మీనరాశి నుండి మేషరాశి వరకు జన్మరిత్యా ఉన్న అష్టమశని, అర్ధాష్టమశి, ఏడున్నర సంవత్సరాల శని, వివిధ దశలలో, అంతర్ దశలో ఉన్న శని ప్రభావం దోష నివారణకు శనీశ్వర స్వామికి ప్రత్యేకంగా తిలతైల అభిషేక పూజలు నిర్వహించాలన్నారు. శనిగ్రహ దోష పరిహారం చెందుటకు భక్తులు శని త్రయోదశి రోజు ప్రత్యేక పూజలు, స్వామివారిని దర్శించి చేసుకోవాలని ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ తెలిపారు. శనివారం నాడు తెల్లవారుజామున నుండి ప్రదోషకాల రాత్రి సమయం వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు జిల్లానుంచే కాక ఇతర జిల్లాల నుంచి హాజరవుతున్నదాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్దసంఖ్యలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ గోపాల్‌రావు తెలిపారు.



నంది వడ్డెమాన్‌లో వెలసిన శ్రీ సార్ధసప్త శనేశ్వరస్వామి

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం..



ఆర్థికసాయం చేస్తున్న నాయకులు

**కొత్తకోట,నవంబర్ 24,ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన ఆంజనేయులు కుటుంబాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి భౌతికాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు 8 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో కానాయపల్లి గ్రామ సర్పంచ్ రావుల సుదర్శన్ రెడ్డి,వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల గోపాల్ రెడ్డి,రావుల రఘువర్ధన్ రెడ్డి,ఉప సర్పంచ్ వడ్డే రాములు,వార్డు సభ్యులు ధనుష్,సాయిలు,డిసి రాములు,వార్డు సభ్యులు ధనుష్,సాయిలు,డిసి రాములు,రవీందర్ గౌడ్,బాజ గిరన్న,వెంకట్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ దారమోని నాగరాజు,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు హొటల్ రాజు,నాయకులు కుర్మయ్య,నక్కల చిన్న నర్సింహ,వాకిటి వెంకటేష్,ఉప్పరి శ్రీను,బాబు,గంగాధర్,జంగిడి రాజు,మెస్త్రి నాగన్న,డీకే లక్ష్మయ్య,కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డికే అరుణను సన్మానించిన ప్రశాంత్‌రెడ్డి

**దేవరక ద్ర,నవంబరు24 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం బి జేపిజాతీయ ఉపాధ్యక్షు రాలు డికే అరుణను దేవరకద్ర నియోజక వర్గ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాం త్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఎన్నికల ప్ర చారానికి అమె దేవర కద్రకు వచ్చారు. అలాగే డికే అరుణతో పాటు పవన్‌కుమార్ రెడ్డినుకూడ ఆయన సన్మానించారు.ఈ కార్యక్ర మంలో పార్టీనా యకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## దేవరకద్రలో డికే అరుణకు ఘనస్వాగతం..

**దేవరక ద్ర,నవంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణకు ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఎన్నికల ప్రచారానికి అమె దేవరకద్రకు వచ్చారు.అలాగే డికే అరుణతో పాటు పవన్ కుమార్‌రెడ్డి,బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాంత్‌రెడ్డిలకు కూడ గజమాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పట్టణ పుర వీధుల గూండా బీజేపినాయకులు రోడ్‌షో నిర్వహించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,నవంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు శుక్రవారం రైతులు 2418 కింటాళ్ల ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆర్ఎన్ఆర్ ధాన్యానికి అత్యధికంగా రూ.2919 ధర పలికింది.అలాగే అతితక్కువగా రూ.2668 ధర పలికింది.అలాగే 75 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ హంస ధాన్యాన్ని అత్యధికంగా రూ.1839 ధర పలికింది.అతి తక్కువగా రూ.1834 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## దోకూర్‌లో జియంఆర్‌కు ఘనసన్మానం

**దేవరకద్ర,నవంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం దోకూర్‌లో దేవరకద్ర ని యోజకవర్గ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి. మధుసూధన్‌రెడ్డికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. మధుసూధన్‌రెడ్డి గ్రామంలోని ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలగే గోపన్న పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి మధుసూధన్‌రెడ్డి పూలమాల వేశారు. కాంగ్రేస్‌నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# అలంపూర్‌లో ఆత్మగౌరవం నిలబెట్టుకుందాం..

- అనుభవం లేని వ్యక్తికి అధికార పార్టీ టికెట్ ఇచ్చింది
- అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాను
- కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు పనిచేస్తా
- అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం

**ఇటిక్యాల,నవంబరు 24 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలో ఈనెల 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుని ఆత్మగౌరవం నిలబెట్టుకుందామని ఉన్నత విద్యావంతుడైన కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు అందరం ఏకమవ్వాలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. అబ్రహాంకు రెండు నెలల క్రితమే అధికార పార్టీ నుండి ముఖ్యమంత్రి కెసిఆర్ అలంపూర్ అభ్యర్థిగా పేరు ప్రకటించిన నామినేషన్ల సమయంలో బిఫామ్ ఇవ్వకుండా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి మద్దతుదారుడు విజయుడుకు టికెట్ ఇవ్వడంతో కొన్ని రోజులుగా పార్టీపై అసంతృప్తిగా ఉన్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీని వీడి పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హైదరాబాద్ నుండి బయలుదేరి బీచుపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకోగా కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. అనంతరం ఆలయం బయట విలేఖరుల సమావేశంలో అధికార పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాము రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసి ఎంతో అభివృద్ధి చేశానని సాగునీటి కోసం విద్య, వైద్యం, రోడ్ల అభివృద్ధి వంటి వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టి వందలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. రెండు నెలల క్రితమే మరోసారి అధికార పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కెసిఆర్ తనపేరు ప్రకటించారని కాని నామినేషన్ల సమయంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి మద్దతుదారుడు విజయుడుకు ఇప్పించుకున్నారని ఆయనకు ఉన్నత చదువులు అనుభవం లేని వ్యక్తికి టికెట్ ఇచ్చి తనను అగౌరవపరిచారని మండిపడ్డారు. నాకు టికెట్ ఇవ్వకపోయినా సీనియర్‌గా ఉన్న మాజీ ఎంపి మంద జగన్నాథం కుటుంబానికి టికెట్ ఇవ్వాల్సి ఉండేదని



బీచుపల్లిలో పూజలు చేసిన ఎమ్మెల్యే అబ్రహాం, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం. పక్కన మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి

మంద శ్రీనాథ్ 2014వ సంవత్సరంలోనే 40 వేల ఓట్లు సాధించారని వారు పార్టీకోసం ఎంతో పని చేశారని గుర్తు చేశారు. కనీసం మంద కుటుంబానికైనా టికెట్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉండేదని మాకు టికెట్ ఇవ్వకుండా అవమానపరిచి అనుభవంలేని వ్యక్తికి టికెట్ ఇచ్చి మాకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఏనాడు కూడా పార్టీకి పని చేయలేదని పార్టీలకు వచ్చిన మరుక్షణమే ఎమ్మెల్సీ పదవి కూడా ఇచ్చారని అప్పటినుండి టికెట్ తనకు రాకుండా అడ్డుకుంటూ వచ్చి నియోజకవర్గంలో మరో ఐదుగురు అభ్యర్థులను కూడా తెరపైకి తెచ్చారని కానీ తనవద్ద పనిచేసే వ్యక్తి అనుభవం లేని వ్యక్తి ఉన్నత చదువులు లేని వ్యక్తికి బిఆర్ఎస్ టికెట్ ఇప్పించుకున్నారని మాలాంటి వ్యక్తులను పక్కన పెట్టారని విమర్శించారు. ఆ వ్యక్తికి అనుభవం ఏమి లేదని ఒకవేళ ఎమ్మెల్యేగా గెలిస్తే అసెంబ్లీలో అధికారులతో సంబంధిత శాఖల మంత్రులతో నియోజకవర్గ అభివృద్ధి, ఆర్డీఎస్ ప్రాజెక్టు, నెట్టెంపాడు ప్రాజెక్టు, రిజర్వాయర్ల నిర్మాణాలు, విద్య, వైద్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై ఏమి కావాలో ఎలా అడుగుతారని నిలదీశారు. నియోజకవర్గంలో ఎందరో చదువుకున్న వాళ్లు కూడా ఉన్నారని ఎమ్మెల్సీ సొంత గ్రామంలోనైనా ఉన్నత చదువులు చదువుకున్న వ్యక్తికి టికెట్ ఇప్పించుకున్న ప్రజలు హర్షించే వారని వివరించారు. అధికార పార్టీ నుండి అభ్యర్థికి చదువు అనుభవం లేదు కాబట్టి ఎమ్మెల్యేగా గెలిస్తే తానే ఎమ్మెల్యేగా చలామణి అవ్వాలని చల్లా వెంకట్రామిరెడ్డి చూస్తున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా తనకు 2014లో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి టికెట్ రాకుండా చేశాడని గుర్తు చేశారు. తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అగ్రవర్ణాలకు చెందిన రెడ్డి వర్గానికి ప్రాధాన్యత ఇచ్చి పనులు అప్పజెప్పానని వివరించారు. అదేవిధంగా అన్నికులాల వారితో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశానని అలాంటి వ్యక్తి, తనను అధికార బిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని అలంపూర్‌లో అగ్రవర్ణాల ఆధిపత్యం ఏమిటని ప్రశ్నిస్తూ బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాటం చేయాలని అనుభవం, ఉన్నత చదువులు సీనియారిటీ ఉన్న అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ గెలుపుకోసం ప్రజలతో కలిసి పని చేస్తానని అలంపూర్ నియోజకవర్గ ప్రజలు ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం మనమంతా పని చేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్‌రెడ్డి, యువ నాయకుడు డా. అజయ్, నాయకులు సీతారాంరెడ్డి, జడ్పీటిసి రాజు, మాజీ జడ్పీటిసి మద్దిలేటి, నీలి శ్రీనివాసులు, సర్పంచ్‌లు మధునాయుడు, జయచంద్రారెడ్డి, రవి, రాముడు, మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, జిల్లా కార్యదర్శి మెడికల్ మద్దిలేటి, యువ నాయకుడు రాజకుమార్, సత్యం, ఈదన్న నాయుడు, సుంకన్న, సురేష్, ప్రభుదాసు, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కర్ణాటక రాష్ట్రం కోలార్ ఎంపీ మునిస్వామిని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

## దేశ,రాష్ట్ర సుభిక్షత కోసం బిజెపి పార్టీని ఆదరించండి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి నిధులు కేంద్రం ఇస్తున్న నిధులని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పై కేంద్ర ప్రభుత్వం విచారణ చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న ఎంఐఎం పార్టీని బొంద పెడతామని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపి పార్టీని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య,పద్మనాభ రెడ్డి,మహంకాళి శ్రీనివాసులు,మెర్వరాజు,క్యామ భాస్కర్,మరాఠీ అశోక్ కుమార్,నరాల నారాయణ,పద్మజా రెడ్డి, మహేశ్వరి,కురువ హరీష్,రేచింతల శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎన్నికల సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌లను త్వరగా పంపిణీ చేయాలి



**మొదటి పేజీ తరువాయి భాగం..**

జోగులాంబ గద్వాలలో ఇతర జిల్లాలకు చెందిన ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ లు సకాలంలో పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గద్వాల నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌లు మొత్తం 1424 ఉన్నాయని, వీటిని సకాలంలో పంపిణీ చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగును సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. డిఎల్‌పీఓ వెంకట్‌రెడ్డి, కేటీదొడ్డి, తాసిల్దార్ సరితారాణి, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటిన జిల్లా ఎన్నికల పరిశీలకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు24 ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల పరిశీలకులుగా జిల్లాకు వచ్చిన సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా, మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డా. కుందన్ యాదవ్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు జెవి తేజస్వి శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును వినియోగించుకున్న ఉద్యోగులు





పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కు వినియోగించుకుంటున్న ఉద్యోగులు

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు24 ప్రభాతవార్త:** ఉద్యోగులు నారాయణపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేయబడిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ 426, దేవరకద్ర 120, జడ్చర్ల 7, వనపర్తి 79, కొడంగల్ 229 మంది ఉద్యోగులు పోలింగ్ కేంద్రం వద్ద హాజరై తమ తమ ఓట్లను వేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో జరిగే విధంగా ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

## భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 24,ప్రభాతవార్త:** పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వ హించాలని జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి అన్నారు.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శుక్రవవారం ఆమె జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది చేయాల్సినవి/చేయకూడని విధుల జాబితాను సిద్ధం చేసి అంద జేశారు.ఈ సందర్బంగా ఎన్నికల నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు తమ హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నియంత్రణలో పోలీస్ యంత్రాంగం క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో విధులలో ఉన్న స్థాటిక్ పోలీస్ సిబ్బంది నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని,ఓటర్లు తమ ఓటు వేసిన తర్వాత పోలింగ్ బూత్,పోలింగ్ స్టేషన్ చుట్టూ తిరగకుండా చూసు కోవాలన్నారు.ఓటింగ్ చివరి గంటలో మరింత అప్రమత్తం గా ఉండాలన్నారు.పోలింగ్ స్టేషన్ యొక్క 100 మీటర్ల వ్యాసార్థంలో గుమిగూడడం/వాహనాలు నిలపడం వంటి లేకుండా చూడాలన్నారు.పోలీస్ స్టేషన్,ఎస్ఐ,మొబైల్ పా ర్టీ ఇంచార్జ్, మొదలైన నిషేధిత పదార్థాలతో ఎవరినీ పో లింగ్ స్టేషన్‌లోకి తుపాకీలు మొదలైన నిషేదిత పదార్థాల తో ఎవరినీ పోలింగ్‌స్టేషన్‌లోకి అనుమతించవద్దన్నారు. ప్రిసైడింగ్ అధికారి ప్రత్యేకంగా అభ్యర్థించకపోతే ఏ పోలీసు అధికారి పోలింగ్ బూత్ లోకి ప్రవేశించకూడదన్నారు.

## సమసమాజ మార్పు కోసం కృషి

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 24 ప్రభాతవార్త :** సామాజిక న్యాయం కోసం నినదిస్తున్న ఉద్యమనేత, సమసమాజ మార్పుకోసం అహర్నిశలు కృషిచేస్తు న్న మాదిగ హక్కుల నేత మం దకృష్ణ మాదిగ మక్తల్ బిజెపి ఎ మ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలం ధర్‌రెడ్డికి మద్దతుగా నేడు మక్త ల్ పట్టణ కేంద్రానికి రావడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మాదిగ హక్కుల ఎస్సీ వర్గీ కరణ గురించి క్లుప్తంగా వివరిం చడం జరిగింది. ప్రతి ఒక్క మా దిగ గళం దండోరా అందరూ కూడా మక్తల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డికి మద్దతుగా బిజెపికి ఓటువేసి గెలిపించాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మక్తల్ అభ్యర్థి జలంధర్‌రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విజయభేరి సభను విజయవంతం చేయండి

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 24 ప్రభాతవార్త:** ఈనెల 26వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పక్కన గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే విజయభేరి సభకు టిపిసిసి అధ్యక్షులు ఎ. రేవంత్‌రెడ్డి ఉదయం9 గం.లకు హాజరు కానున్నట్లు మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. చిట్టెం పర్ణికరెడ్డిలు శుక్రవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తండాల నుంచి పెద్ద ఎత్తున యువత, మహిళలు, నిరుద్యోగులు అన్ని సామాజిక వర్గాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరారు.

**దొర పాలనకు చరమగీతం పాడండి:** గత పదేళ్ల నుండి దొర పాలనలో విసిగిపోయిన నియోజకవర్గ ప్రజలు తమ అమూల్యమైన ఓటుద్వారా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా. చిట్టెం పర్ణికరెడ్డికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. వలసలు లేవన్న ఎస్ఆర్ రెడ్డి, ముంబాయి, పూనా లాంటి ప్రాంతాలకు వెళ్ల వలస వాసులతో ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళన పేరుతో వారి చెంతకు చేరిన విషయాన్ని పరిశీలిస్తే అసెంబ్లీలో వలసలు లేవని చెప్పిన సదరు ఎమ్మెల్యే మరి వలసవాదుల దగ్గరకు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని పరిశీలిస్తే వలసవాదులను, ఓటు బ్యాంకుగానే చూస్తున్నాడే తప్ప వారి సంక్షేమానికి ఏ మాత్రం పాటుపడడం లేదని ఈ విషయాన్ని అందరు గ్రహించాలన్నారు. దొర (ఎమ్మెల్యే) చేస్తున్న అరాచకాలను ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో దొరకు వ్యతిరేకంగా ఓటువేసి తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు పటిష్ట చర్యలు

- సాధారణ ఎన్నికల పరిశీలకులు బిపి చౌహాన్

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 24 ప్రభాతవార్త :** శుక్రవారం కేంద్ర ఎన్నికల కమిషన్ నుండి సీనియర్ డిప్యూటి ఎన్నికల కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో నియమితులైన పరిశీలకులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివరాలు సేకరించారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సాధారణ ఎన్నికల పరిశీలకులు బిపి చౌహాన్ మాట్లాడుతూ పిఓ, ఎపిఓ, ఓపిఓలకు శిక్షణ పూర్తి అయిందని తెలిపారు. రెండు నియోజకవర్గాలలో ఈవిఎంలు కమిషనింగ్ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఓటర్ స్లిప్పులు 92శాతం పంపిణీ జరిగాయని తెలిపారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లు వేస్తున్నారని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద 14 ఎఫ్ఐఆర్ అయ్యాయని తెలిపారు. రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నిగ్ అధికారి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. స్మోక్ డిటెక్టర్ అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. హోం ఓటర్స్ జరుగుతున్నాయని తెలిపారు. 1950 కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ పరిశీలకులు బివస్ ధృవ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కోసం 6 కేంద్ర సాయుధ బలగాల (ఎస్ఎస్‌బి) కంపెనీ దళాలు, టిఎస్ఎస్‌పి ప్లటూన్స్ 3 వచ్చాయని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్స్‌పెండిచర్ పరిశీలకులు అభిషేక్ దేవాల్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్‌ద్వారా, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి మానిటరింగ్ చేస్తున్నారని తెలిపారు. ఐటి, ఎక్సైజ్ డిపార్టుమెంట్ మద్యం నగదు సరఫరాపై నిఘాఉంచారని తెలిపారు. ఎలాంటి సమస్య లేకుండా నియోజకవర్గాలలో టీములు పని చేస్తున్నాయని వివరించారు.




విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు బిపి చౌహాన్

## ఓట్ల లెక్కింపునకు సిద్ధం చేయాలి

### లెక్కింపు కేంద్రాలను సందర్శించిన ఎన్నికల అధికారి జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలలో పనుల పురోగతిని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపు తేదీ దగ్గర పడుతున్నందున పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నిలక సంఘం ఆదేశాల మేరకు మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాలను పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. గురువారం ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రాతో పాటు, పోలీస్ పరిశీలకురాలు ఇళక్కియా కరునగరన్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, ఇతర అధికారులు విశ్వవిద్యాలయంలోని పలు భవనాలు పరిశీలించి ఓట్ల లెక్కింపు కేంద్రానికి ఎంపిక చేయడం జరిగింది. శుక్రవారం జిల్లా కలెక్టర్ మరోసారి పాలమూరు విశ్వవిద్యాలయానికి వెళ్ల పనుల పురోగతిని పరిశీలించారు.



## 220 మంది హోమ్ ఓటింగ్

- ప్రక్రియను పరిశీలించిన మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 24 ప్రభాతవార్త:** హోం ఓటింగ్ ప్రక్రియలో భాగంగా మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 120 మంది హోం ఓటింగ్ ద్వారా ఓటు వేసినట్లు మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్ తెలిపారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 220 మంది హోమ్ ఓటింగ్ విధానాన్ని ఎంపిక చేసుకోగా అందులో 80 సంవత్సరాలు పైబడిన వారు 93 మంది ఉండగా, 135 మంది దివ్యాంగులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు కవర్ అయ్యే విధంగా హోం ఓంటింగ్ ప్రక్రియకు 7 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలన్ని హోం ఓటింగ్ ప్రక్రియ ఎంచుకున్న ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఓట్లు వేయిస్తున్నట్లు వెల్లడించారు.





వెంకటాపూర్ ఇబ్రహీంబాద్‌లో హోమ్ ఓటింగ్

